www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 138 | గురువారం | 03 - 04 - 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజిలు : 8 | వెల : 4

## అంబులెన్స్ డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించి అంబులెన్స్ నడపాలి




3

## బిల్లులో ఒకే మార్పును కోరనున్న టీడీపీ




తొలిఅడుగు, న్యూఢిల్లీ : వక్ఫ్ సవరణ బిల్లు 2024పై బుధవారంనాడు లోక్‌సభలో చర్చ మొదలుకావడంతో కొత్తం చట్టం పార్లమెంటులో ఆమోదం పొందుతుందా అనే దానిపైనే అందరి దృష్టి ఉంది. ఎన్డీయేలో కీలక భాగస్వామ్య పక్షాలైన తెలుగుదేశం, జనతాదళ్ (యునైటెడ్) పార్టీలు బిల్లుకు సానుకూలంగా ఉన్నాయి. అయితే ప్రతిపాదిత బిల్లులో చంద్రబాబు నాయుడు సారథ్యంలోని తెలుగుదేశం పార్టీ ఒక మార్పును సూచించే అవకాశం ఉన్నట్టు చెబుతున్నారు. స్టేట్ వక్ఫ్ బోర్డులలో ముస్లిమేతరులను అనుమతించాలని టీడీపీ కోరనున్నట్టు ఆ పార్టీ వర్గాల సమాచారం. ముస్లిమేత రులకు బోర్డులో ప్రాతినిధ్యం కల్పించడం అనేది రాష్ట్రాల విచక్షణకు వదిలిపెట్టాలని

2

## భారత్‌పై విచాక్షణరహితంగా పాక్ కాల్పులు

### భారత్ స్ట్రాంగ్ కౌంటర్



తొలిఅడుగు, శ్రీనగర్ : భారత్‌పై పోరుగునున్న పాకిస్తాన్ కవ్వింపు చర్యలకు దిగుతోంది. తాజాగా జమ్మూ కాశ్మీర్ పూంచ్ జిల్లాలోని నియంత్రణ రేఖ వద్ద పహారా కాస్తున్న పాక్ సైనిక బలగాలు.. భారత్‌పై విచాక్షణరహితంగా పాక్ కాల్పులకు తెగబడ్డాయి. ఈ నేపథ్యంలో భారత్ సైన్యం సైతం వెంటనే అప్రమత్తమై.. తనదైన శైలిలో స్పందించింది. ఆ క్రమంలో పాక్ బలగాలపై ఎదురు కాల్పులకు దిగింది. ఈ కాల్పుల ఘటనలో ఎవరు గాయపడలేదని భారత్ సైనిక ఉన్నతాధికారులు వెల్లడించారు. అయితే ప్రస్తుతం

2

## వక్ఫ్ సవరణ బిల్లు ప్రవేశపెట్టిన కేంద్ర మంత్రి

- ☐ బిల్లులో లేని అంశాలను లేవనెత్తి ప్రజలను విపక్షాలు తప్పుదోవ పట్టించాయన్న మంత్రి
- ☐ మైనారిటీల్లో అనవసర భయాలను సృష్టిస్తున్నారని మండిపాటు
- ☐ బుధవారం లోక్‌సభ ముందుకు వక్ఫ్ సవరణ బిల్లు
- ☐ ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీపై కిరణ్ రిజిజు విమర్శలు





తొలిఅడుగు, న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వం బుధవారం లోక్‌సభ ముందుకు వక్ఫ్ సవరణ బిల్లును తీసుకు వచ్చింది. ఈ బిల్లును సభలో కేంద్ర మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ప్రవేశపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీపై విమర్శలు గుప్పించారు. యూపీఏ హయాంలో ఈ వక్ఫ్ చట్టంలో కీలక మార్పులు చోటు చేసుకున్నాయని ఆయన ఆరోపించారు. అంతకు ముందు కాంగ్రెస్ పార్టీ సభ్యులు గౌరవ్ గోగోయ్ మాట్లాడుతూ.. ఈ బిల్లుపై తప్పు దొవ పట్టించే ప్రయత్నాన్ని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు చేస్తున్నారంటూ మండిపడ్డారు. అంతేకాకుండా.. ఈ బిల్లు సవరణలు సమర్పించడానికి ఒక ఏడాది ముందు, 2023లో జరిగిన పార్లమెంటరీ కమిటీ నాలుగు సమావేశాలు జరిగాయని.. వాటిలో దేనిలోనూ మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఈ బిల్లును ఎందుకు ప్రస్తావించలేదని కేంద్ర ప్రభుత్వాన్ని రంజన్ గొగోయ్ సూటిగా ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు పై విధంగా స్పందించారు. అలాగే కిరణ్ రిజిజు మాట్లాడుతూ.. 1970 నుండి ఢిల్లీలో జరుగుతున్న ఒక కేసులో పార్లమెంట్ భవనంతో సహా అనేక ఆస్తులు ఉన్నాయన్నారు. ఢిల్లీ వక్ఫ్ బోర్డు వీటిని క్లెయిమ్ చేసింది.. ఈ కేసు

2

## గచ్చిబౌలిలోని 400 ఎకరాలపై స్పందించిన కేంద్ర ప్రభుత్వం



తొలిఅడుగు, హైదరాబాద్ : హైదరాబాద్‌లోని కంచ గచ్చిబౌలి ప్రాంతంలో గల భూముల వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వం స్పందించింది. 400 ఎకరాల భూములను పరిరక్షించాలంటూ హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం (హెచ్‌సీయూ) విద్యార్థులు, విద్యార్థి సంఘాలు, ప్రతిపక్ష

2

## ఇంటర్ విద్యార్థులకు గుడ్ న్యూస్




తొలిఅడుగు, హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో జూనియర్ కాలేజీలకు వేసవి సెలవులను ఇంటర్మీడియట్ బోర్డ్ ప్రకటి ంచింది. మార్చి 30న వేసవి సెలవులు ప్రారంభమ

2

## ప్రేమ పేరుతో ఉన్మాది దారుణం



తొలిఅడుగు, విశాఖపట్నం మధురవాడ పోలీస్‌స్టేషన్ పరిధిలో దారుణం జరిగింది. స్వయంకృషి నగర్‌లో ఓ ఉన్మాది ఘాతుకానికి పాల్పడ్డాడు.. ప్రేమ పేరుతో వేధిస్తున్న యువకుడు.. అమ్మాయి, ఆమె

2

## మాజీ మంత్రి కొడాలి నాని హార్ట్ ఆపరేషన్



2

## దిగిరాకపోతే.. గ్రామాల్లో మీ గద్దెలు కూలుతాయ్

- ☐ 42% బీసీ రిజర్వేషన్లకు అనుమతించాలి..
- ☐ ఉద్యమం దేశమంతా కార్చిచ్చులా వ్యాపిస్తుంది
- ☐ బీసీల ఆగ్రహ జ్వాలలకు బీజేపీ మసి అవుతుంది
- ☐ దేశాన్ని జాగృతపరుస్తాం.. అన్ని పార్టీల్ని ఏకం చేస్తాం
- ☐ బండి సంజయ్ ప్రాణాలొద్దు.. రిజర్వేషన్లు ఇస్తే చాలు
- ☐ ఢిల్లీ బీసీ పోరుగర్జన సభలో సీఎం రేవంత్‌రెడ్డి





తొలిఅడుగు, న్యూఢిల్లీ : తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం అనుమతించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. లేదంటే బీసీల ఆగ్రహ జ్వాలలకు బీజేపీ మసి అవుతుందని హెచ్చరించారు. తెలంగాణలో బీసీ రిజర్వేషన్లకు అనుమతి ఇవ్వకపోతే.. ఇది దేశమంతా కార్చిచ్చులా వ్యాపిస్తుందని, నిప్పురవ్వలు రగులుతుందని అన్నారు. "దేశం నలుమూలలా జాగృతం చేస్తాం. దేశంలోని అన్ని రాజకీయ పార్టీలను, సంఘాలను ఏకం చేస్తాం. మీరు ఢిల్లీ గద్దె మీద ఎలా

2

## హెచ్‌సీయూ బభూములపై హైకోర్టు కీలక ఆదేశాలు




తొలిఅడుగు, హైదరాబాద్ : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ) భూములపై విచారణను తెలంగాణ హైకోర్టు గురువారానికి వాయిదా వేసింది. సదరు భూముల్లోని చెట్లను గురువారం వరకు కొట్టివేయొద్దని ప్రభుత్వాన్ని ఆదేశించింది. కంచ గచ్చిబౌలి భూ వివాదంపై బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. పిటిషనర్ తరఫు సీనియర్ కౌన్సిల్ రవిచంద్.. తన వాదనలు వినిపించారు. జీవో 54ను రద్దు చేయాలని కోరుతూ వాదనలు జరిగాయి. వట ఫౌండేషన్ తరఫున సీనియర్ లాయర్ నిరంజన్ రెడ్డి వాదనలు వినిపించారు. ఆ క్రమంలో నిబంధనలకు విరుద్ధంగా టీజీఐఐసీకి భూములు అప్పగించారని తెలిపారు. ఈ భూములపై వట ఫౌండేషన్, హెచ్‌సీయూ విద్యార్థులు దాఖలు చేసిన పిటిషన్లపై హైకోర్టులో విచారణ జరిగింది. సదరు భూమిని జాతీయ ఉద్యానవనంగా గుర్తించాలని పిటిషనర్లు.. తమ పిటిషన్‌లో పేర్కొన్నారు. దీంతో హైకోర్టు విచారణ చేపట్టింది. ఆ క్రమంలో న్యాయవాది రవి చందర్ తన వాదనలు వినిపించారు. గత ఏడాది అంటే 2024,

2

## బిల్లులో ఒకే మార్పును కోరనున్న టీడీపీ

మొదటిపేజీ తరువాయి

ఉందని ఆ వర్గాలు తెలిపాయి. ఆ ఒక్క మార్పు మినహాయిస్తే బిల్లులో మహిళల భాగస్వామ్యాన్ని తప్పనిసరి చేయాలనే సవరణతో సహా అన్ని సవరణలకు టీడీపీ సానుకూలంగా ఉంది. వక్ఫ్ బిల్లుపై చర్చ సందర్భంగా పార్టీ ఎంపీలంతా తప్పనిసరిగా సభకు హాజరుకావాలని మూడులైన్ల విప్‌ను కూడా టీడీపీ మంగళవారంనాడు జారీ చేసింది.

## భారత్‌పై విచాక్షణరహితంగా పాక్ కాల్పులు



మొదటిపేజీ తరువాయి

పరిస్థితి అదుపులో ఉందని స్పష్టం చేశారు. ఇరుదేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం అమలులో ఉందని.. పొరుగునున్న దాయాది దేశం ఈ తరహా చర్యలకు పాల్పడుతోందని తెలిపారు. 2021లో పాకిస్తాన్, భారత్ దేశాలకు చెందిన ఉన్నతాధికారులు.. నియంత్రణ రేఖ వద్ద ఎటువంటి కాల్పులకు తెగబడకూడదంటూ ఓ అవగాహన ఒప్పందం చేసుకున్నారు. అయితే ఈ ఒప్పందాన్ని పాక్ అడపా దడపా విస్మరిస్తోందని భారత్ సైనిక ఉన్నతాధికారులు చెప్పారు. ఈ సమావేశంలో ఎటువంటి దుశ్చర్యలకు పాల్పడకూడదంటూ ఇరుదేశాలు అంగీకర పత్రంపై సంతకం సైతం చేసిన విషయం విదితమే.

### గచ్చిబౌలిలోని 400 ఎకరాలపై

## స్పందించిన కేంద్ర ప్రభుత్వం

పార్టీల నాయకులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఈ అంశాన్ని బీజేపీ ఎంపీలు పార్లమెంటు ఉభయ సభల్లో సైతం లేవనెత్తారు. కంచ గచ్చిబౌలి భూములపై వాస్తవ నివేదికను పంపాల్సిందిగా తెలంగాణ అటవీ శాఖను తాజాగా కేంద్రం ఆదేశించింది. ఈ మేరకు కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ రాష్ట్ర ప్రభుత్వానికి సమాచారం అందించింది. ఈ నేపథ్యంలో న్యాయస్థానాల తీర్పులను పరిగణనలోకి తీసుకొని ముందుకు వెళ్లాలని, అటవీ చట్టాలకు లోబడి చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం సూచించింది. కంచ గచ్చిబౌలి ప్రాంతంలోని ఈ భూమికి సంబంధించిన వాస్తవ నివేదిక వివరాలను, తీసుకున్న చర్యలను నివేదిక రూపంలో సమర్పించాలని కేంద్రం పేర్కొంది.



## ప్రేమ పేరుతో ఉన్మాది దారుణం



మొదటిపేజీ తరువాయి

తల్లిపై విచక్షణారహితంగా కత్తితో దాడి చేశాడు. ఈ ఘటనలో తల్లి మృతి చెందగా.. కుమార్తెకు తీవ్రగాయలయ్యాయి. ప్రేమను నిరాకరించడంతో ఈ దారుణానికి పాల్పడ్డాడు.. బుధవారం మధ్యాహ్నం.. సడెన్‌గా ఇంట్లోకి చొరబడిన యువకుడు.. అమ్మాయి, ఆమె తల్లిపై కిరాతకంగా కత్తితో దాడి చేసి పారిపోయాడు. ఈ ఘటనలో తల్లి అక్కడికక్కడే మృతి చెందగా.. తీవ్ర గాయాలైన యువతిని స్థానికులు ఆసుపత్రికి తరలించారు. ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. డిగ్రీ చదువుకొని ఇంట్లోనే ఉంటోన్న యువతిని నవీన్ అనే యువకుడు గత కొంతకాలంగా ప్రేమ పేరుతో వేధిస్తున్నాడు.. తనను ప్రేమించాలని వెంటపడుతున్నాడు.. ఆ యువతి నిరాకరించడంతో నవీన్ ఈ దాడి చేసినట్లు చెబుతున్నారు. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు వెంటనే దర్యాప్తు చేపట్టారు. నిందితుడి కోసం పలు బృందాలు రంగంలోకి దింపి పట్టుకున్నారు. నిందితుడు నవీన్‌ను పట్టుకున్నట్లు సీపీ బాగ్చి తెలిపారు. శ్రీకాకుళం జిల్లా బూర్జ మండలంలో నిందితుడిని అదుపులోకి తీసుకున్నామన్నారు. చాలా దురదృష్టకర ఘటన.. మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో ఘటన జరిగిందన్నారు. యువతి పరిస్థితి నిలగడగా ఉందని తెలిపారు. నిందితుడు డిగ్రీ చదివాడని .. ప్రేమ వ్యవహారం రెండు కుటుంబాలకు తెలుసని తెలిపారు. పెళ్లి చేయాలని కూడా నిర్ణయం తీసుకున్నారని.. తల్లిదండ్రులకు అబ్బాయి ప్రవర్తన నచ్చలేదని తెలిపారు.

# వక్ఫ్ సవరణ బిల్లు ప్రవేశపెట్టిన కేంద్ర మంత్రి



ప్రస్తుతం కోర్టులో ఉందని గుర్తు చేశారు. కానీ అప్పుడు యుపిఎ 123 ఆస్తులను డీనోటిఫై చేసి వక్ఫ్ బోర్డుకు ఇచ్చిందని కేంద్ర మంత్రి రిజిజు పేర్కొన్నారు. అయితే ఈ వక్ఫ్ సవరణ బిల్లు ఈ రోజు లోక్‌సభలో ప్రవేశపెట్టకుంటే.. పార్లమెంట్ భూమి సైతం వక్ఫ్ ఆస్తి అనే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు.

ప్రస్తుతం వక్ఫ్ చట్టంలోని పలు క్రూరంగా పరిగణించే అంశాలను తమ ప్రభుత్వం తొలగించిందన్నారు. అంతేకాకుండా.. దక్షిణ భారతంలోని పలు రాష్ట్రాలు తమిళనాడు, కర్ణాటకలోని పలు దేవాలయాలతోపాటు హర్యానాలోని వివిధ గురుద్వార్‌లను ముస్లిం సమాజం వక్ఫ్ భూమిగా క్లయిమ్ చేసిందని రిజిజు ఈ సందర్భంగా వివరించారు. అయితే తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయకూడదంటూ.. ప్రతిపక్షాలకు కేంద్ర మంత్రి రిజిజు చురకలంటించారు. ఈ అంశాన్ని రాజకీయం చేయడానికి ప్రతిపక్షాలు నడుం బిగించాయని మండిపడ్డారు. ఇక ఈ వక్ఫ్ బోర్డు విషయంతో తాము క్లియర్‌గా ఉన్నామని ఆయన స్పష్టం చేశారు. ఆ క్రమంలో కేంద్ర, రాష్ట్ర వక్ఫ్ బోర్డులలో ఇద్దరు ముస్లిమేతర వ్యక్తులు ఉండాలని నిర్ణయించా మన్నారు. అలాగే ఈ వక్ఫ్ బోర్డులల్లో ముస్లిం మహిళలకు చోటు ఉండడం లేదని తెలిపారు. దీంతో ఈ బోర్డుల్లో ఇద్దరు ముస్లిం మహిళలకు స్థానం కల్పిస్తామన్నారు. మరోవైపు బిహార్ అసెంబ్లీ ఎన్నికలు ఈ ఏడాదిలో జరగనున్నాయని.. ఆ రాష్ట్రంలో 17 శాతం మైనార్టీల ఓట్లు ఉన్నాయి. అందుకోసమే ఈ బిల్లును తీసుకు వస్తున్నారంటూ ప్రతిపక్షాలు ఆరోపణ చేస్తున్నాయి.

# దిగిరాకపోతే.. గ్రామాల్లో మీ గద్దెలు కూలుతాయ్

మొదటిపేజీ తరువాయి

ఉంటారో చూస్తాం. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఇవ్వనందుకు తండ్రీ కొడుకుల ఉద్యోగాలు ఊడగొట్టినం. మీరు బీసీల రిజర్వేషన్లు ఇవ్వకపోతే చూస్తూ ఊరుకోం. మీరు మా డిమాండ్‌కు దిగి అయినా రావాలి. లేదంటే గద్దె దిగి అయినా పోవాలి. బీసీ ముసుగులో మీరు ఎక్కువకాలం ప్రభుత్వాన్ని ఏలలేరు" అని రేవంత్‌రెడ్డి అన్నారు. బీసీ రిజర్వేషన్లను దేశవ్యాప్తంగా అమలు చేస్తారో లేదో తమకు అవసరం లేదని, కానీ.. తెలంగాణలో అనుమతి ఇవ్వకపోతే మాత్రం ఎర్రకోటపై జెండా ఎగరేసి సాధించుకుంటామని ప్రకటించారు. విద్య, ఉద్యోగాలతోపాటు చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు పెంచుతూ తెలంగాణ శాసనసభ ఆమోదించిన బిల్లులను 9వ షెడ్యూల్‌లో చేర్చాలని కోరుతూ బుధవారం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన 'బీసీ పోరుగర్జన' సభలో సీఎం రేవంత్ ప్రసంగించారు. తమ నేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రలో భాగంగా కులగణన చేపట్టి కులాల లెక్కలు తేలుస్తామంటూ ప్రజలకు మాట ఇచ్చారని, దానిని తాము తెలంగాణలో అమలు చేశామని చెప్పారు. రాహుల్‌గాంధీ మాట ఇస్తే.. దానిని నిలబెట్టాల్సిన బాధ్యత ప్రతి కాంగ్రెస్ కార్యకర్తపైనా ఉందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. అందుకే తాను ఏ సామాజికవర్గమైనా, తనపై ఏ ఒత్తిడి ఉన్నా.. రాహుల్‌గాంధీ మాటను నిలబెట్టడానికే ప్రాధాన్యమిచ్చానని తెలిపారు. తెలంగాణలో అధికారం చేపట్టి వంద రోజులు గడవక ముందే బలహీనవర్గాల లెక్కలు తేల్చేందుకు శాసనసభలో తీర్మానం చేశామని, కులగణన పూర్తిచేసి ఆ వివరాలను 2024 ఫిబ్రవరి 4న శాసనసభలో పెట్టామని పేర్కొన్నారు. అందుకే ఫిబ్రవరి 4ను సోషల్ జస్టిస్ డేగా ప్రకటించామన్నారు. చట్టసభల్లో రిజర్వేషన్లు రావాలన్నా, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కొనసాగాలన్నా.. కులాల లెక్కలు తేలాలని న్యాయస్థానాలు చెప్పాయని గుర్తు చేశారు. అందుకే జగగణనలో కులగణన జరగాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోందన్నారు. దేశంలో ఏయే కులాల జనాభా ఎంత ఉందో లెక్క తేలాలని, దామాషా ప్రకారం నిధులు, నియామకాలు చేపట్టాలని కాంగ్రెస్ నిర్ణయించిందని తెలిపారు. ఇది కాంగ్రెస్ పార్టీ విధానపరమైన నిర్ణయమని, కాంగ్రెస్ ఒక్కసారి హామీ ఇస్తే అమలు చేసి తీరుతుందని స్పష్టం చేశారు. తెలంగాణలో చేసి చూపించామన్నారు.

# మాజీ మంత్రి కొడాలి నాని హార్ట్ ఆపరేషన్



తొలిఅడుగు, ముంబై: మాజీ మంత్రి, వైసీపీ నేత కొడాలి నాని గత కొద్దిరోజుల నుంచి గుండె సంబంధిత సమస్యతో బాధపడుతున్న సంగతి తెలిసిందే. దీంతో ఆయన గుండె ఆపరేషన్ చేయించుకోవడానికి ముంబైకి వెళ్లారు. ముంబైలోని ఏషియన్ హార్ట్ కేర్ సెంటర్‌లో చేరారు. అక్కడి వైద్యులు తాజాగా కొడాలి నానికి బైపాస్ సర్జరీ చేశారు. సర్జరీ విజయవంతం అయింది. ప్రస్తుతం ఆయన వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారు. మరికొన్ని రోజుల్లో డిశ్చార్జ్ అయ్యే అవకాశం ఉంది. కొద్దిరోజుల క్రితం కొడాలి నాని తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. దీంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేరారు. ఆయన్ను పరీక్షించిన వైద్యులు గుండెకు సంబంధించిన సమస్య వచ్చినట్లు గుర్తించారు. ఆయన గుండెల్లో మూడు వాల్వ్ పూడుకు పోయినట్లు తెలుస్తోంది. గత ఐదు రోజుల నుంచి ఆయన అక్కడే చికిత్స పొందుతున్నారు. తాజాగా, కొడాలి నానిని హైదరాబాద్ నుంచి ముంబై తీసుకెళ్లారు. ప్రత్యేక విమానంలో ముగ్గురు డాక్టర్ల పర్యవేక్షణలో ముంబై తీసుకెళ్లారు. అక్కడి ఏషియన్ హార్ట్ కేర్ సెంటర్‌లో సర్జరీ జరిగింది. అయితే, ఆయనకు గుండె సంబంధిత సమస్యలతో పాటు మరికొన్ని వ్యాధులు కూడా ఉన్నట్లు సమాచారం. కాగా, 2024 ఎన్నికల్లో కొడాలి నాని ఓడిపోయిన సంగతి తెలిసిందే. అధికారంలో ఉన్నపుడు చాలా యాక్టీవ్‌గా ఉన్న నాని.. ఓటమి తర్వాత సైలెంట్ అయిపోయారు. అసలు మీడియా ముందుకు రావటమే మానేశారు. కామెంట్లు చేయటం కూడా ఆపేశారు. ఎవరైనా అడిగితే.. ఓడిపోయిన తర్వాత ఎందుకు యాక్టీవ్‌గా ఉండాలి అని సమాధానం ఇస్తున్నారు.

# హెచ్‌సీయూ బభూములపై హైకోర్టు కీలక ఆదేశాలు

మొదటిపేజీ తరువాయి

జూన్‌లో ప్రభుత్వం 54 జీవో తీసుకొచ్చిందని తెలిపారు. ఈ జీవోలో 400 ఎకరాల ప్రభుత్వ భూమిని టీజీఐఐసీకి ఇచ్చినట్లు వెల్లడించారన్నారు. ఒక వేళ ఆది ప్రభుత్వ భూమి అయినా సుప్రీం కోర్టు తీర్పుకు లోబడే ప్రభుత్వాలు పని చేయాలని పేర్కొన్నారు. సుప్రీం కోర్ట్ తీర్పు ప్రకారం అటవీ ప్రాంతాన్ని కొట్టి వేయాలంటే ముందుగా ఎక్స్‌పర్ట్స్ కమిటీ వేయాల్సి ఉంటుందని గుర్తు చేశారు.

అయితే గత కొన్ని రోజులుగా ఈ భూముల వద్ద ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయని ఆయన కోర్టు దృష్టికి తీసుకు వెళ్లారు. భారీ వాహనాలు, పెద్ద పరికరాలను వినియోగించి చెట్లను కొట్టేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సుప్రీం కోర్టు నిబంధనలకు విరుద్ధంగా అధికారులు వ్యవహరిస్తున్నారంటూ హైకోర్టు దృష్టికి న్యాయవాది రవిచందర్ తీసుకు వెళ్లారు. అలాగే ఈ చర్యలను అడ్డుకొని.. నిరసన వ్యక్తం చేసిన విద్యార్థులపై లాఠీ ఛార్జ్ చేస్తున్నారని కోర్టుకు తెలిపారు. పోలీసులను వినియోగించి.. ప్రభుత్వం ఈ భూమిలో పనులు చేయిస్తుందని చెప్పారు. ఆ క్రమంలో నిబంధనలు ఉల్లంగిస్తూ పనులు నిర్వహిస్తున్నారని హైకోర్టుకి ఆయన వివరించారు. ఈ వాదనలు విన్న తెలంగాణ హైకోర్టు తదుపరి విచారణను రేపటికి వాయిదా వేసింది. గురువారం మధ్యాహ్నం 2.15 గంటలకు ఈ కేసును విచారిస్తామని కోర్టు స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో గురువారం వరకు ఆ భూమిలో ఎటువంటి చెట్లు నరకవద్దని ప్రభుత్వానికి హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

# ఇంటర్ విద్యార్థులకు గుడ్ న్యూస్

మొదటిపేజీ తరువాయి

య్యాయని.. జూన్ 1 వరకు ఈ సెలవులు కొనసాగుతాయని తెలిపింది. ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ కాలేజీలన్నీ ఈ వేసవి సెలవులను తప్పనిసరిగా పాటించాలని ఇంటర్ బోర్డు సూచించింది. వేసవి సెలవుల్లో ఏదైనా కాలేజీలు అనధికారికంగా క్లాసులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఇంటర్ బోర్డ్ హెచ్చరించింది. ఎవరైనా అనధికారికంగా తరగతులు నిర్వహిస్తున్నట్టు తెలిస్తే ఇంటర్ బోర్డు దృష్టికి తీసుకురావాలని విద్యార్థులు తల్లిదండ్రులకు సూచించింది. వేసవి సెలవులను విద్యార్థులు స్వీయ అధ్యయనం, స్కిల్ డెవలప్మెంట్ కొరకు వినియోగించుకోవాలని తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డ్ సూచనలు చేసింది. 2025 – 2026 అకాడమిక్ ఇయర్ కోసం తిరిగి జూన్ 2న తిరిగి ఇంటర్ కళాశాలలు తెరుచుకొనున్నట్లు తెలిపింది.

## పోలీసు కళాబృందం ప్రజలను చైతన్య పరిచే కనువిప్పు అనే కార్యక్రమం.





తొలి అడుగు, గజ్వేల్, ఏప్రిల్ 02 : మంగళవారం రాత్రి బేగంపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని "ఎల్కల్ " గ్రామంలో నిర్వహించడం జరిగిందిలి బేగంపేట ఎస్ఐ మహిపాల్ రెడ్డి, ఈ సందర్భంగా మాట్లాడుతూ మంత్రాలు తంత్రాలు అంటూ మూఢనమ్మకాలు నమ్మవద్దని,మూఢనమ్మకాలు నమ్మి ఒకరిపై ఒకరు దాడులు చేసుకొని శాంతి భద్రతలకు విఘాతం కలిగించవద్దని సూచించారు. ఏదైనా అనారోగ్యంగా ఉంటే ఆసుపత్రికి వెళ్లి చూపించుకోవాలని, ఈ రోజుల్లో ఆసుపత్రులలో ఆధునిక వైద్యం అందుబాటులో ఉందని తెలిపారు. లేనిపోని మూఢనమ్మకాలతో ఒకరిపై ఒకరు కక్షలు పెంచుకొని కొట్టుకోవడం మంచి పద్ధతి కాదన్నారు, ఏదైనా సమస్య ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్ కు రావాలని ఇరు వర్గాలను పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహిస్తామని తెలిపారు గ్రామాలలో సీసీ కెమెరాల ఏర్పాటు గురించి గ్రామ ప్రజలు, వ్యాపారస్తులు, ప్రజాప్రతినిధులు సహకరించాలని సూచించారు సీసీ కెమెరాలు 24 గంటలపాటు ప్రజలకు సెన్సాఫ్ సెక్యూరిటీని ఇస్తాయని తెలిపారు ఆశ, భయము, మానవ తప్పిదం వల్లే సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయి, బ్యాంకు అధికారులు అని ఫోన్ చేస్తే నమ్మవద్దు, అకౌంట్ డీటెయిల్స్ పర్సనల్ డీటెయిల్స్ గుర్తుతెలియని వ్యక్తులకు షేర్ చేయవద్దు, ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు క్రికెట్ బెట్టింగ్ లకు పాల్పడి జీవితాలు నాశనం చేసుకోవద్దు ఆన్లైన్ గేమ్స్ ఆడి మీరు మీ కుటుంబాలను రోడ్డున పడవేయవద్దు చిన్న చిన్న విషయాలకు ఆత్మహత్య చేసుకుని జీవితాలు నాశనం చేసుకోవద్దు ఉన్న కుటుంబ సభ్యులను దుఃఖసాగములో ముంచవద్దు రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలి గంజాయి ఇతర మత్తు పదార్థాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ఇంట్లో ఉన్న యువకులు, పిల్లలపై ఒక కన్నేసి ఉంచాలి, ఎక్కడికి వెళ్తున్నారు, ఏం చేస్తున్నారు, ఎలాంటి స్నేహితులతో తిరుగుతున్నారు గమనిస్తూ ఉండాలి మూఢనమ్మకాలు, చేతబడులు, రోడ్డు ప్రమాదాలు, గంజాయి ఇతర మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలు, సామాజిక రుక్మతల గురించి సిద్దిపేట పోలీస్ కళాబృందం సభ్యులు బాలు, రాజు, తిరుమల, తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం సభ్యులు శ్యాంసుందర్, కనకయ్య, ప్రసాద్, ప్రకాష్, బిక్షపతి, నాటకం పాటల రూపంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు ప్రజాప్రతినిధులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బొగ్గు టిప్పర్ లారీలు, ఇసుక లారీలతో అనేక ఇబ్బందులు పడుతున్న రాజుపేట గ్రామ ప్రజలు



తొలిఅడుగు, మణుగూరు, ఏప్రిల్ 02 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రజా భవన్ నందు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుని మర్యాదపూర్వకంగా కలిసి మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని రాజుపేట గ్రామంలో 50 సంవత్సరాలుగా నివసిస్తున్నామని ఈ గ్రామంలో ఉన్నటువంటి రోడ్డుపై నుంచి రోజుకి సుమారు 700 వందల ఇసుక లారీలు, బొగ్గు టిప్పర్లు, విపరీతంగా తిరగడం వలన వచ్చే దుమ్ము దూళికి రాజుపేట గ్రామస్తులకు శ్వాసకోశ సమస్యలు ఏర్పడి గ్రామ ప్రజలు అనారోగ్యానికి గురి అవుతున్నామని భారీ వాహనాల కారణంగా పిల్లలు వృద్దులు రోడ్డు దాటే పరిస్థితి లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నామని గతంలో సింగరేణి అధికారులతో మాట్లాడితే రోజు రోడ్లపై వాటర్ కొట్టిస్తామని చెప్పి ఆ మాటను పక్కకి పెట్టారని కావున రాజుపేట గ్రామస్తులకు తగిన పరిష్కారం చూపించాలని పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లుకి వినతి పత్రాన్ని అందజేశారు.

## సన్న బియ్యం పంపిణి కార్యక్రమం.



తొలిఅడుగు, గజ్వేల్, ఏప్రిల్ 02 : టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు ఆత్మ కమిటీ చైర్మన్ మద్దూరి మల్లారెడ్డి సన్న బియ్యం పంపిణి ని ప్రారంభించారు తెలంగాణ ప్రభుత్వం భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆర్%ఌ% ఆర్ కాలనీ కిష్టపూర్ లో గ్రామంలో ప్రారంభించిన ఆత్మ కమిటీ చైర్మన్ మద్దూరి మల్లారెడ్డి గారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి శ్రీ బండారు శ్రీకాంత్ రావు గారు మరియు గోపాల్ రావు గారు తీగుల్ మాజీ సర్పంచ్ భాను ప్రకాష్ రావు గారు, ఆత్మ కమిటీ డైరెక్టర్లు సయ్యద్ బాబా, మామిడి కృష్ణ, బుచ్చిరెడ్డి, రాజలింగం గౌడ్, జానీ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు హనుమంత రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, మరియు జాలిగామా గ్రామ అధ్యక్షులు నాయకం శ్రీనివాస్, ఆర్ అండ్ ఆర్ కాలనీ కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయని శ్రీనివాస్, జయాల వేణుగోపాల్, నాయిని లింగం, సంజనమైన అశోక్, అరికల స్వామి, అరికల కనకయ్య, శివంది కరుణాకర్, కూరాకుల శ్రీకాంత్, గౌరపు స్వామి, కొపిరాల భూమిరెడ్డి, నాయన స్వామి తదితర నాయకులు పాల్గొనడం జరిగింది.

## అంబులెన్స్ డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించి అంబులెన్స్ నడపాలి




తొలిఅడుగు, గజ్వేల్, ఏప్రిల్ 02 : గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అంబులెన్స్ అసోసియేషన్ మరియు వాహన డ్రైవర్లతో ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి అవగాహన కల్పించిన గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి మాట్లాడుతూ అంబులెన్స్ నడిపే వ్యక్తి తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి,అంబులెన్స్ వాహనం ఏ కండిషన్లో ఉందో ప్రతిరోజు చెక్ చేసుకోవాలి. అంబులెన్స్ లో పేషెంట్స్ లేకుండా రోడ్డుపై వెళ్లేటప్పుడు సైరన్ ఉపయోగించవద్దని తెలిపారు. అంబులెన్స్ కు సంబంధించిన డాక్యుమెంట్స్ సరిగా ఉన్నావో లేవో చూసుకోవాలని తెలిపారు. ఇన్సూరెన్స్ తప్పకుండా కలిగి ఉండాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ యూనిఫాం వేసుకోవాలని సూచించారు, ఆసుపత్రికి ఎదురుగా ఉన్న రెండు గేట్ల ముందు ఆంబులెన్స్ను పార్కింగ్ చేయకూడదని సూచించారు. అంబులెన్సులు పార్కింగ్ ప్రదేశంలో మాత్రమే పార్కు చేసుకోవాలని తెలిపారు. అంబులెన్స్ డ్రైవర్ క్రమశిక్షణతో విధులు నిర్వహించి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు.

## చిన్న కోడూరుమండల కేంద్రంలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు




తొలి అడుగు, చిన్నకోడూరు, ఏప్రిల్ 02: ఈరోజు చిన్నకోడూరు మండల కేంద్రంలో ఉన్న నాలుగు రేషన్ దుకాణాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు తెల్లరేషన్ కార్డు ఉన్నటువంటి ప్రతి నిరుపేద కుటుంబంలో ఉన్నటువంటి ఒక్కొక్క వ్యక్తికి ఆరుకిలలో సన్న బియ్యం పంపిణీ చేయడంజరుగుతుంది.సన్న బియ్యం కార్యక్రమం అనేది ఇండియాలోనే మొదటి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేద కుటుంబాలకు సన్న బియ్యం రేషన్ షాపుల ద్వారా పంపిణీ చేయడంద్వారా నిరుపేదలు సంతోషం వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫిషర్మెన్ జిల్లాప్రధాన కార్యదర్శి గుండు వెంకటేష్ ఎస్సీ సెల్ జిల్లా నాయకులు మిట్టపల్లి కనకరాజు నియోజకవర్గ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి వాసరి మల్లేశం చిన్న కోడూరు మండల ఓ బి సి ప్రధాన కార్యదర్శి కరుణాకర్ మండలనాయకులు గణేష్ సలీం రేషన్ షాప్ డీలర్ యూసుఫ్ తిరుపతి చంద్రయ్య మల్లేశం గ్రామ మహిళలు గ్రామ ప్రజలు మరియు నాయకులందరూ పాల్గొనడం జరిగింది.

## జాలిగామ గ్రామం లో సన్న బియ్యం పంపిణీ.



తొలిఅడుగు, గజ్వేల్, ఏప్రిల్ 02 : సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం జలిగమా గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి బండరు శ్రీకాంత్ రావు మరియు గజ్వేల్ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ మద్దూరి మల్లారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రభుత్వం మా కాంగ్రెస్ ప్రభుత్వం అని సన్న బియ్యం తో మరోసారి నిరూపితమైందని వారు అన్నారు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ప్రజల మన్నలు పొందుతున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని తెలిపారు దేశంలోనే ఏ ప్రభుత్వం చేయని సహెూసోపేతమైన కార్యక్రమం రెండు లక్షల రుణమాఫీ చేపట్టి రెండు లక్షల వరకు రుణాలు మాఫీ చేసి రైతుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయింది అన్నారు ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి గోపాల్ రావు, తీగులు మాజీ సర్పంచ్ భాను ప్రకాష్ రావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు హనుమంత రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్లు సయ్యద్ బాబా, మామిడి కృష్ణ, బుచ్చిరెడ్డి, రాజలింగం గౌడ్ ,జానీ గౌడ్, జాలిగామ గ్రామ అధ్యక్షులు నాయకం శ్రీనివాస్ ,జాలిగామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ కార్యకర్తలు జాలిగామ ప్రజలు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి పుస్తే మట్టెలు బహుమతి



తొలిఅడుగు, గజ్వేల్, ఏప్రిల్ 02 : గజ్వేల్ మండలం జలిగమా గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన మాచపురం మల్లయ్య యాదమ్మ దంపతుల కుమార్తె వివాహనికి టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు


పుస్తే మట్టెలు అందజేశారు నిరుపేద కుటుంబానికి చెందిన ఆడపడుచు వివాహానికి తన వంతు సహాయం అందించడం సంతోషంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి గోపాల్ రావు, తీగులు మాజీ సర్పంచ్ భాను ప్రకాష్ రావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు హనుమంత రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్లు సయ్యద్ బాబా, మామిడి కృష్ణ, బుచ్చిరెడ్డి, రాజలింగం గౌడ్ ,జానీ గౌడ్, జాలిగామ గ్రామ అధ్యక్షులు నాయకం శ్రీనివాస్ ,జాలిగామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ కార్యకర్తలు జాలిగామ ప్రజలు పాల్గొన్నారు.

# కార్మికుల ప్రాణాలతో చెలగాటం

- సింగరేణి ప్రైవేట్ ఓబి కంపెనీలలో వరస ప్రమాదాలు
- మొన్న ఫిట్నెస్ లేని వాటర్ ట్యాంకర్ బోల్తా
- మళ్ళీ మరో భారీ వాహనం బోల్తా






తొలిఅడుగు, మణుగూరు, ఏప్రిల్ 02 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం సింగరేణి ప్రైవేట్ ఓబి కంపెనీలో (ఆదివారం) మరో వాహనం బోల్తా పడింది. మొన్న ఫిట్నెస్ లేని వాటర్ ట్యాంకర్ బోల్తా పడింది. ఈ విషయం మరవక ముందే మరో ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదాలకు కారణం చాలా వరకు ఫిట్నెస్ లేని వాహనాలు మరియు అధిక లోడుకు అనుగుణంగా పెద్ద వాహనాలకు వెనుక భాగంలో డోరు అమర్చడం. ఈ డోర్లు అమర్చడం వల్ల లోడు లిఫ్టింగ్ సమయంలో పెద్ద రాళ్లు డోర్ కు అడ్డుపడి ప్రమాదాలు జరుగుతున్నాయి. వాహనాలకు వెనుక భాగంలో డోర్లకు అనుమతులు లేకపోయినా ప్రైవేట్ ఓబీ కంపెనీ ఉపయోగిస్తూ కార్మికుల ప్రాణాలతో ఆడుకుంటున్నారు. ప్రతి వాహనముకు 75 టన్నుల కెపాసిటీ ఉంటే కంపెనీ మాత్రం 108 టన్నుల అధికలోడుతో వాహనాలను డ్రైవర్లతో బలవంతంగా నడిపిస్తున్నారు దీనివల్ల డ్రైవర్లకు అనేక ఆరోగ్య సమస్యలతో నెల జీతం లో సగం హాస్పిటల్ ఖర్చులకే సరిపోతుంది అధిక లాభాల మత్తులో కార్మికులపై అధిక భారం మోపుతున్నారు సింగరేణి భూ నిర్వాసితులకు ఇచ్చే వెహికల్ టెండర్స్ లోని వాహనాలకు సింగరేణి ఫిట్నెస్ అధికారులు, సేఫ్టీ అధికారులు ప్రతినెల రెండుసార్లు ఫిట్నెస్ చేస్తారు. 100 రూల్స్ పెడతారు. ఎందుకంటే ఈ వాహనాలను అధికారులకు ఉపయోగిస్తారు. ఈ ప్రైవేట్ కంపెనీ వాహనాలకు మాత్రం షరతులు వర్తించవు. కారణం సింగరేణి అధికారులకు ప్రైవేట్ ఓబీ కంపెనీ యాజమాన్యానికే తెలుసు. ఇటువంటి ప్రమాదాలు జరుగుతున్నా విషయం బయటికి రానివ్వడం లేదు. ఇన్ని ప్రమాదాలు జరుగుతున్న చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు. వారికి కార్మికుల ప్రాణాలు అంటే లెక్క లేదా? వాళ్ల సమస్యలకు పరిష్కారం లేదా? ప్రైవేట్ కంపెనీ అధిక ఉత్పత్తి అధిక లాభాలే ముఖ్యమా? కార్మికులు ఏ అధికారులకు చెప్పుకోవాలి? అంతేకాకుండా కార్మికులకు ఆదివారం పని చేస్తే రెండు మస్టర్లు, పండగ సమయంలో పనిచేస్తే మూడు మస్టర్లు ఇవ్వాలి. కానీ ఈ ప్రవేట్ కంపెనీ ఆదివారం పని చేస్తే ఒకటే మస్టర్ ఇచ్చి, పండగ సమయంలో రెండు మస్టర్లు ఇచ్చి కార్మికుల శ్రమని దోచుకుంటుంది. కంపెనీ మాత్రం బిల్లులో ఆదివారం రెండు మస్టర్లు, పండగ సమయంలో మూడు మస్టర్లు తీసుకుంటుంది. దీనిపై సింగరేణి అధికారులు గానీ ప్రభుత్వ అధికారులు గానీ రాజకీయ నాయకులు గాని స్పందించడం లేదు.

# హెచ్ సి యు విద్యార్థుల పై లాఠీచార్జి అమానుషం....

- ప్రజాస్వామ్యాన్ని పరిహాసమాడుతున్న కాంగ్రెస్ సర్కార్....
- గజ్వేల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్



తొలిఅడుగు, గజ్వేల్, ఏప్రిల్ 02 : తమ చుట్టూ ఉన్న ప్రకృతిని, జీవ వైవిధ్యాన్ని పరిరక్షించాలని కోరుతూ పోరాటం నిర్వహిస్తున్న హెచ్సీయూ విద్యార్థులపై లాఠీచార్జి చేయడం అమానుషమని, ప్రజాస్వామ్యాన్ని పరిహసించే విధంగా కాంగ్రెస్ సర్కార్ వ్యవహరిస్తున్నదని గజ్వేల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. ఇందిరాగాంధీ హయాంలో 1969 తెలంగాణ పోరాట ఫలితంగా ఏర్పాటైన హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీ భూములను లాక్కొని ప్రభుత్వం అమ్మాలనుకోవడం అత్యంత హేయమైన చర్య అన్నారు ప్రతి పనికి ఇందిరమ్మను గుర్తుచేసే కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు ఎందుకు ఇందిరమ్మ చొరవతో ఏర్పాటైన హెచ్ సి యూ భూములను లాక్కోవాలని చూస్తున్నారో చెప్పాలన్నారు. అత్యంత సహజసిద్ధంగా ఏర్పాటైన అడవిని అందులో తలదాచుకున్న వన్యప్రాణులని లెక్కచేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పగలు రాత్రి తేడా లేకుండా బుల్డోజర్లను దింపి వాటిని చెల్లాచెదురు చేయడం తెలంగాణ ప్రజలందరి హృదయాలను కలిచి వేస్తుందన్నారు. చంద్రబాబు హయాంలో తన అనుచరుడు బిల్లీ రావుకు కట్టబెట్టిన ఈ 400 ఎకరాల భూమిని ఆ తర్వాత ఏర్పాటైన రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం రద్దు చేయడంతో బిల్లీ రావు సుప్రీంకోర్టులో ఛాలెంజ్ చేస్తే ఆ తరువాత వచ్చిన ప్రభుత్వాలు అప్పటి నుండి సుప్రీం కోర్టులో ఆ భూమిని కాపాడుకునేందుకు వాదనలు వినిపిస్తూ వచ్చాయన్నారు.కేసీఆర్ హయాంలో ఆ భూమి అన్యాక్రాంతం కాకుండా చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి కాపాడారన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తుది తీర్పు రాగానే ప్రభుత్వం ఆ భూముల్ని అమ్మి సొమ్ము చేసుకోవాలనుకోవడం దారుణం అన్నారు. హైదరాబాద్ నగరంలో జీవవైవిద్యానికి నెలవైన ఈ భూమిని కాపాడాల్సిన ప్రభుత్వమే నేడు కార్పొరేట్లకు అప్పగించడం మూర?త్వమన్నారు. గత కొన్ని రోజులుగా అటు విద్యార్థులు ఇటు పౌర సమాజం జీవవైవిద్యం కాపాడాలని పోరాడుతున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకుండా రాత్రింబవళ్లు వందలాది జెసిబి లతో చెట్లను తీసివేస్తూ వన్యప్రాణుల్ని చెదరగొట్టడం దుర్మార్గమన్నారు. కాంగ్రెస్ పార్టీది ద్వంద వైఖరిని ఒక వైపు అధినాయకుడు రాహుల్ గాంధీ రాజ్యాంగాన్ని చేత పట్టుకొని రాజ్యాంగ పరిరక్షణ యాత్రలు చేస్తుంటే తెలంగాణలో మాత్రం రాజ్యాంగ విలువలకు తిలోదకాలు ఇచ్చి ప్రజాస్వామ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఖూనీ చేస్తుందన్నారు. గతంలో రోహిత్ వేముల మృతి సందర్భంగా హెచ్ ఈ కు విచ్చేసి హక్కుల కోసం మాట్లాడిన రాహుల్ గాంధీ ఇవాళ అదే హెచ్ సి యూ విద్యార్థుల్ని గొడ్డులను బాదినట్టు బాదుతుంటే ఎందుకు స్పందించడం లేదన్నారు. ఢిల్లీ కాంగ్రెస్ కార్పోరేటీకరణను వ్యతిరేకిస్తుంటే ఇక్కడ గల్లీ కాంగ్రెస్ మాత్రం ప్రభుత్వ భూముల్ని కార్పొరేట్లకు పంచుతుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏ విద్యార్థుల చమటతో అధికారంలోకి వచ్చిందో నేడు అదే విద్యార్థుల నెత్తురు కళ్ళ చూస్తుందన్నారు.

ప్రభుత్వం నడపడంలో ఘోరంగా విఫలమైన కాంగ్రెస్ పార్టీ ఎక్కడ అప్పు పుట్టడం లేదనే సాకుతో తెలంగాణ ఆస్తుల్ని అమ్మేందుకు సిద్ధపడిందన్నారు గతంలో భూముల అమ్మకాన్ని తీవ్రంగా వ్యతిరేకించిన కాంగ్రెస్ పార్టీ నేడు ఎక్కడ దొరికితే అక్కడ భూముల్ని అమ్మి సొమ్ము చేసుకోవాలని చూస్తుందన్నారు. అత్యంత ప్రజాస్వామ్య యుతంగా తమ నిరసనను తెలియజేస్తూ పశుపక్షాదుల పైన తమ కరుణను చూపిన హెచ్ సి యు విద్యార్థుల మీద కాటిన్యాన్ని ప్రదర్శిస్తూ లాఠీచార్జి చేయడం దుర్మార్గమన్నారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడం ఏడో గ్యారెంటీ అని చెప్పిన కాంగ్రెస్ పార్టీ దానిని మర్చిపోయి ప్రవర్తించడం సరికాదన్నారు.ప్రజా పాలన పేరుతో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణాలో బుల్డోజర్ రాజ్యాన్ని నడిపిస్తుందన్నారు. అందిన కాడికి లూటీ ఎదురిస్తే లాఠి ఇదే సిద్ధాంతంగా కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలిస్తుందని దీనిని తెలంగాణ ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని,రాబోయే రోజుల్లో వీటికి కాంగ్రెస్ ప్రభుత్వం మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

# జై బాపు జై భీమ్ జై సంవిధన్ నినాదం.



తొలిఅడుగు, గజ్వేల్, ఏప్రిల్ 02 : జై బాపు జై భీమ్ జై సంవిధన్ నినాదంతో గ్రామాలలో పాదయాత్ర చేయాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పిలుపుమేరకు ఈరోజు గజ్వేల్ నియోజకవర్గం గజ్వేల్ మండలం అక్కారం గ్రామంలో సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తుంకుంట నర్సారెడ్డి గారి ఆధ్వర్యంలో ఎస్సీ ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ నగారిగారి ప్రీతం పాల్గొని రాజ్యాంగ పరిరక్షణ కై పాదయాత్ర గ్రామాలలో చేయడం జరుగుతుందని ప్రస్తుతం కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని భారత జాతిపిత మహాత్మా గాంధీ గారిని రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ గారిని అవమానించే విధంగా పాలన కొనసాగిస్తున్నారని కేంద్ర ప్రభుత్వ వైఖరిని ప్రజలకు తీసుకోబోయే బడుగు బలహీన వర్గాల హక్కులను కాపాడాల్సిన అవశ్యకతను తెలిపాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ నియోజకవర్గ పరిధిలోని పార్టీ మండల అధ్యక్షులు మండల ఇన్చార్జిలు నాయకులు ప్రజలు భారీగా పాల్గొన్నారు.



# హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను వేలంపాట ఆపాలి

- విద్యార్థులు మరియు సిపిఎం పార్టీ నాయకుల పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి
- సిపిఐ ఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య




తొలిఅడుగు, గజ్వేల్, ఏప్రిల్ 02 : హైదరాబాద్ గచ్చిబౌలి పరిధిలోని సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలం పాటను నిలిపివేయాలని, భూములను యూనివర్సిటీ పేరు రిజిస్ట్రేషన్ చేయాలని విద్యార్థులపై, సిపిఐ ఎం పార్టీ రాష్ట్ర నాయకులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని సిపిఐ ఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సెంట్రల్ యూనివర్సిటీ భూములను వేలంపాట నిలిపివేయాలని గజ్వేల్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా లో సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ ఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్లయ్య మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి 1971లో 2700 ఎకరాల భూములు కేటాయించగా వివిధ ప్రభుత్వాలు తమ అవసరాలకు భూములను వేలం వేయడం జరిగిందని, కబ్జాలకు గురి కావడం జరిగింది అని నేడు1500 ఎకరాలకు పరిమితమైందని , ఈ భూమిలో 400 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం వేలంపాటకు సిద్ధం చేస్తుందని వాటిని నిలిపివేయాలని డిమాండ్ చేశారు. యూనివర్సిటీ పరిధిలో వివిధ రకాల పక్షులు జంతువులు మరియు నీటి కుంటలు వేలాది చెట్లు ఉన్నాయని, జీవవైవిద్యం నెలకొని ఉందని హైదరాబాదు సెంట్రల్ లో ఉండటం ఫలితంగా ప్రజలకు ఆక్సిజన్ పార్కులో పని చేయడం జరుగుతుందని అన్నారు. ఆ ప్రాంతాన్ని కార్పొరేట్ కంపెనీలకు స్థలాన్ని అమ్మడంతో కాంక్రీట్ జంగల్ గా మార్చడం ఫలితంగా భవిష్యత్ తరాలకు మంచి గాలి దొరకదని, యూనివర్సిటీ విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణ కోల్పోవడం జరుగుతుందని అన్నారు సెంట్రల్ యూనివర్సిటీ అంతర్జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు కలిగిన ఉత్తమ విద్యా సంస్థగా ఉందని యూనివర్సిటీలో చదివిన విద్యార్థులు దేశ అంతర్జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు కలిగి నైపుణ్యాన్ని సంపాదించారని యూనివర్సిటీ వాతావరణ ని కాపాడాలని గత నెల రోజులుగా ఆందోళన చేస్తున్న విద్యార్థులపై, సిపిఎం పార్టీ నాయకత్వంపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సందిటి రంగారెడ్డి, నాయకులు బండ్ల స్వామి, మహమ్మద్ అహ్మద్, ఐలయ్య, రాజు, ప్రవీణ్, శ్రీనివాస్, వెంకటేష్, ఎస్ ఆంజనేయులు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం కెసిఆర్ ను కలిసిన ఉమ్మడి మెదక్ ఎమ్మెల్సీ యాదవ రెడ్డి.



తొలిఅడుగు, గజ్వేల్, ఏప్రిల్ 02 : ఈ నెల 27 న ఎక్కతుర్తి లో నిర్వహించనున్న %ు=ూ% పార్టీ వజ్రోత్సవ సభ వేడుకల నిర్వహణ సన్నాహక భాగంలో మన తెలంగాణ తొలి ముఖ్యమంతి వర్యులు చంద్ర శేఖర్ రావు. గారు ఎర్రవల్లి లోని వ్యవసాయ క్షేత్రంలో ఉమ్మడి మెదక్, నిజామాబాద్ జిల్లాల నాయకులకు పలు సూచనలు అందించి దిశ నిర్దేశం చేశారు. మన ఉమ్మడి మెదక్ జిల్లా స్థానిక సంస్థల నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్సీ వంటేరు యాదవ రెడ్డి హాజరయ్యారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315వ వర్ధంతి వేడుకలు



తొలి అడుగు, వలిగొండ, ఏప్రిల్ 02 : యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తా వద్ద బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న 315 వర్ధంతి వేడుకలు వలిగొండ గౌడ సంఘం అధ్యక్షులు కొండూరు అంజయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న బహుజన వీరుడిగా బహు జనుల కోసం వీరోచితంగా పోరాడి గోల్కొండ కోటను పరిపాలించిన ఏకైక బహుజన నాయకుడు సర్దార్ సర్వాయి పాపన్న అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వలిగొండ గౌడ సంఘం ఉపాధ్యక్షులు బత్తిని దేవేందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి పబ్బు స్వామి గౌడ్, వలిగొండ మాజీ సర్పంచ్ పబ్బు ఉపేందర్ బోస్, బందారపు లింగస్వామి, మారగోని నరసింహ గౌడ్, కొండూరు వెంకటేశం గౌడ్ , బత్తిని సహదేవ్ గౌడ్, బత్తిని సత్యనారాయణ గౌడ్, కొండూరు భాస్కర్ గౌడ్, కాసుల వెంకన్న గౌడ్ బత్తిని నరసింహ గౌడ్, పబ్బు మల్లేశం గౌడ్, పబ్బు లక్ష్మయ్య గౌడ్, పంజాల రమేష్ గౌడ్, పాలకూర వెంకటేశం గౌడ్, కొండూరు సాయి గౌడ్, మారగోని సత్యనారాయణ గౌడ్, బత్తిని శంకరయ్య గౌడ్, బత్తిని శెట్టయ్య గౌడ్, మారగోని బిక్షపతి గౌడ్, కొండూరు సత్తయ్య గౌడ్, బత్తిని బిక్షపతి గౌడ్, ఎమ్మె లింగయ్య, ఎమ్మే మల్లేశం, మైసోళ్ళ లక్ష్మీ నర్సు, దండే మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# ఫ్లెక్సీలను తొలగించడం సరైంది కాదు




తొలిఅడుగు, జనగామ, ఏప్రిల్ 02: నెల్లుట్ల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఏర్పాటుచేసిన రంజాన్ ఉగాది గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు తెలియజేస్తూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం జరిగింది ఇట్టి ఫ్లెక్సీలను స్టేషన్గన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి నెల్లుట్ల గ్రామానికి వస్తున్నారని కారణంతో ఫ్లెక్సీలను తొలగించడాన్ని నెల్లుట్ల గ్రామ శాఖ ఆధ్వర్యంలో గ్రామ శాఖ అధ్యక్షులు నల్ల రాహుల్ తీవ్రంగా ఖండించడం జరిగిందిలి. ఫ్లెక్సీలో కేవలం ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఏర్పాటు చేసినవి మాత్రమే అధికార పార్టీకి గాని ఎమ్మెల్యే గాని ఎవరికీ వ్యతిరేకంగా ఏర్పాటు చేసినవి కాదు గతంలో చూసుకుంటే ఏ ఒక్క రోజు కూడా ఏ ఒక్క పార్టీకి అభ్యంతర కరంగా గాని ఇబ్బందికరంగా ఎన్నడు జరగలేదు కానీ ఈరోజు చూసుకుంటే ఒక ఎమ్మెల్యే గ్రామానికి వస్తున్నాడు అంటే వేరే పార్టీ వాళ్ళ ఫ్లెక్సీలను తొలగించాలనడం సిగ్గుచేటు ఫ్లెక్సీలు ఉంటే ఎవరికి ఏమి ఇబ్బంది మరి భారతదేశం ప్రజాస్వామ్య దేశం ప్రతి ఒక్కరికి స్వేచ్ఛ ఉంటుంది కానీ ఇంత నీచమైన రాజకీయానికి వడి కట్టడం అనేది సిగ్గుచేటు ప్రజా పాలన అని చెప్పుకుంటూ ప్రజలను ఇబ్బంది పెడితే చూస్తూ ఎవరు ఊరుకోరు కావున ప్రజలు ప్రతిది గమనిస్తున్నారు ఇప్పటినుండి అయినా కనీస జ్ఞానంతో ముందుకు పోవాలని పిలుపునివ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సుధీర్ రెడ్డి నల్ల మైసయ్య వంగ సతీష్ నల్ల స్వామి లింగమూర్తి జగ్గం అశోక్ రామచందర్ ఎదునూరి నరేష్ మైనార్టీ నాయకులు ఆజాం రియాజ్ అక్బర్ ఇమ్రాన్ నల్ల కుమార్ శేఖర్ తుడిగొండ రాజు సిద్ధులు గణేష్ లక్ష్మణ్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ నేషనల్ టాలెంట్ పరీక్షలో సత్తాచాటిన శ్రీ చైతన్య విద్యార్థులు

తొలి అడుగు, వలిగొండ, ఏప్రిల్ 02 : యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం ఇండియన్ నేషనల్ టాలెంట్ సర్చ్ ఒలంపియాడ్ నిర్వహించిన ఫైనల్ లెవెల్ పరీక్షలో వలిగొండ శ్రీ చైతన్య విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచి 1,3,4,5 ర్యాంకులతో పాటు, గోల్డ్ మెడల్స్, సర్టిఫికెట్స్ ని వివిధ విభాగాల్లో మొత్తం 20 మంది విద్యార్థులు కైవసం చేస్తున్నారు. దీనికి అనుగుణంగా శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ బాలరాజు, డిన్ శివ ,విద్య బోధకులు, విద్యార్థుల భవిష్యత్తు మేరకు ఇంక మరిన్ని మేలైన ప్రతిపాదికాలతో మెరుగైన విద్యాబోధనను అందిస్తూ కృషి చేస్తామని చెప్పుకొచ్చారు




# జమ్మికుంట మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి



తొలిఅడుగు, జమ్మికుంట, ఏప్రిల్ 02 : ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వోడతల ప్రణవ్ బాబు ఇల్లంతకుంట దేవస్థానం మాజీ చైర్మన్ దేశిని కోటి పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించడం జరిగింది. వారు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న ఆనాడే గెరిల్లా సైన్యాన్ని తయారుచేసి మొగులు చక్రవర్తులతో పోరాడి విజయం సాధించారు హైదరాబాద్ గోల్కొండ కోటను కైవసం చేసుకొని కొన్ని సంవత్సరాలు పరిపాలన అందించారు. గొప్ప నాయకత్వ లక్షణాలున్న సర్దార్ సర్వాయి పాపన్న ఆశయ సాధనాల కోసం ఈనాడు మన గౌరవ మంత్రివర్యులు పున్నం ప్రభాకర్ అన్న సర్దార్ సర్వాయి పాపన్న సగ్రామమైన సర్వేపేటలో కొన్ని కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తున్నారు పొన్నం ప్రభాకర్ కి ఈ హుజురాబాద్ నియోవర్గా పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో పొన్నగంటి మల్లన్న ఎర్రం సతీష్ రెడ్డి సుంకరి రమేష్ గూడెపు సారంగపాణి సాయిని రవి బొంగుని వీరన్న శ్రీపతి నరేష్ పొనగంటి సారంగం పొన్నగంటి రాము ఎలగందుల శ్రీహరి పూదరి రేణుక శివ పంజాల అజయ్ గడ్డం దీక్షిత్ గౌడ శ్రీపాల్ రెడ్డి శ్రీనివాస్ గౌడ్ సునీల్ సూర్యా రాష్ట్ర గౌడ సంఘం నాయకులు అరెల్లి మల్ల గౌడ్ రామ్మూర్తి గౌడ్ నాగపురి సాయిలు నాగపురి ప్రభాకర్ ముఖ్యర విజయ్ శ్రీపతి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సారపాక గాంధీనగర్- రాజీవ్ నగర్ - విజయనగర్ ఉమ్మడి కాలనీ అంబేద్కర్ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక...



తొలిఅడుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 02 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక గాంధీనగర్ లో ఇస్రం శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సారపాక గాంధీనగర్– రాజీవ్ నగర్– విజయనగర్ ఉమ్మడి కాలనీ అంబేద్కర్ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక జరిగింది. ఈ సమావేశంలో బహుజన నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని రానున్న ఏప్రిల్ 14 తేదీన ఆధునిక భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబాసాహెబ్ %ణతీ దీ =% అంబేద్కర్ గారి జయంతి ఉత్సవాన్ని గాంధీనగర్ సారపాక లో ఘనంగా నిర్వహించాలని తీర్మానించారు. బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్రను ఆయన త్యాగాన్ని రానున్న భవిష్యత్తు తరాలకు అందించాలని బృహత్తర కార్యదీక్షను పూనుకొని దానిలో భాగంగానే గాంధీనగర్ సారపాకలో బాబాసాహెబ్ అంబేద్కర్ గారి ఆరడుగుల విగ్రహాన్ని ప్రతిష్టించాలని తీర్మానించారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక జరిగింది. గాంధీనగర్– రాజీవ్ నగర్– విజయనగర్ ఉమ్మడి కాలనీల అంబేద్కర్ నూతన కమిటీ కన్వీనర్ ఇరుగు ఈశ్వరరావు కో.కన్వీనర్ లుగా కేసుపాక నరసింహారావు, తుమ్మల కిరణ్ , పేరాల శ్రీనివాసరావు ప్రధాన కార్యదర్శి ఇస్రం శ్రీనివాసరావు, వలదాసు సాలయ్య కార్యదర్శులు రావులపల్లి ఈశ్వరయ్య, సూదిపాక పున్నం , ఇల్లంగి లాలయ్య , రేవూరి ఈశ్వర్ , గార్లపాటి శంకర్ మరియు గౌరవ సభ్యులు గాడిద రాంబాబు, గంటా మల్లికార్జున్ , కాకాటి కొండయ్య , కేసుపాక శ్రీకాంత్ , కొండ్రు వాసు , కౌలూరి పెద్ద వీరయ్య , రావులపల్లి శ్రీను, సూదిపాక ఈశ్వర్ , గంటా నరసింహారావు , కుసంపల్లి శంకర్ , కోటమర్తి శ్రీనివాసులి కేసుపాక రమేష్, చల్ల గోపయ్య , మోదుగు రమేష్ , ఇనపనూరి గోపి , కోట రమేష్ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నుకోబడినారు...

# సన్న బియ్యం పంపిణీ



తొలిఅడుగు, హుజూరాబాద్, ఏప్రిల్ 2 : పేదల ప్రజల పక్షపాతి కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ మండలం కందుగుల గ్రామం లో రేషన్ కార్డు లబ్ధిదారులకు ఉచిత సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిన హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సన్నబియ్యం పథకం ద్వారా నిరుపేద కుటుంబాలు కడుపు నింపడమే ఈ ప్రజా ప్రభుత్వం ద్యేయమని గ్రామాలల్లో నిరుపేద ప్రజలు సన్నబియ్యం పథకం ద్వారా ఎంతో సంతోషపడుతున్నారని వారు అన్నారు .ఈ కార్యక్రమంలో కందుగుల గ్రామా ప్రజలు మరియు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నాయకులూ కార్యకర్తలు పాల్గొన్నారు.

# శాశ్వత మార్కెట్ ఏర్పాటు వినతి.!

– జూలూరుపాడు లో వ్యవసాయ మార్కెట్ ను నెలకొల్పాలని వైరా ఎంఎల్ఏ కి వినతి పత్రం



తొలి అడుగు, జూలూరుపాడు ఏప్రిల్ 2 : జూలూరుపాడు మండల కేంద్రంలో శాశ్వత వ్యవసాయ మార్కెట్ను నెలకొల్పాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జూలూరుపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కి వినతిపత్రం సమర్పించడం జరిగింది. అనంతరం మండల కార్యదర్శి వల్లోజి రమేష్ మాట్లాడుతూ శాశ్వత మార్కెట్ లేకపోవడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. గతంలో ప్రభుత్వం 10 ఎకరాల స్థలం కూడా మార్కెట్ కోసం కేటాయించిందని మార్కెట్ స్థలంలో శాశ్వత మార్కెటు నెలకొల్పి రైతులని ఆదుకోవాలని వారన్నారు ఇక్కడ మార్కెట్ లేకపోవడం వలన బినామీలు తక్కువ రేటుకు కొనుగోలు చేసుకుని ఎక్కువ లాభాలు హరిస్తున్నారు కావున 35 వేల పైగా జనాభా కలిగిన ఈ మండలంలో శాశ్వత మార్కెట్ అవసరమని వారన్నారు ఈ వ్యవసాయ మార్కెట్ నెలకొల్పకపోతే సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ దశల వారి ఆందోళన చేస్తుందని వారు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు గోపి,కల్తీ బాబు,సీతయ్య,సురేష్,జాటోత్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత సన్న బియ్యం పథకం ప్రారంభించిన వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్

– భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కబడ్డీ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు లేళ్ళ వెంకటరెడ్డి గారు మరియు
– కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్




తొలి అడుగు, జూలూరుపాడు ఏప్రిల్ 2 : వైరా నియోజకవర్గంలో జూలూరుపాడు మండల లోన మాచినిపేట ప్రభుత్వ చౌక దుకాణంలో ప్రజా ప్రభుత్వం నిరుపేదల కోసం ప్రతిష్టాత్మాకంగా చేపట్టిన ఉచిత సన్నాబియ్యం పథకాన్ని వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కబడ్డీ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు లేళ్ళ వెంకటరెడ్డి మరియు జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రేషన్ కార్డు లబ్ధిదారులకు వారి చేతుల మీదుగా స్వయంగా సన్నబియ్యని పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేషన్ డీలర్ తో మాట్లాడుతు ప్రజా పంపిణి వ్యవస్థ (%ాణూ%)కు ఎంత బియ్యం వస్తుంది, ఎంత నిల్వ ఉంటుందని అడిగి తెలుసుకున్నారు . ప్రతి నెల కార్డు దారులకు ఎంత సరఫరా చేస్తున్నారని ఆరాతీశారు. త్వరలోనే కొత్త కార్డులు వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ముఖ్య నాయకులు, మండల నాయకులు, మల్లెల నాగేశ్వరరావు, సపవట్ నరేష్ ,దారావత్ రాంబాబు, దొండపాటి శ్రీనివాసరావు (వాసు), ఉద్యమకారుడు వేల్పుల నరసింహారావు, పోతురాజు నాగరాజు ,మోదుగు రామకృష్ణ, లకావత లచ్చు నాయక్, ఆర్కే నాయుడు, జగన్, గోపి, మెంతుల కృష్ణ, సతీష్, మిరియాల కిరణ్ కుమార్, వందనపు సత్యనారాయణ, లక్ష్మీనారాయణ, రాంబాబు, గ్రామస్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులు ప్రారంభం

తొలిఅడుగు, ధర్మపురి ప్రతినిది ఏప్రిల్ 02 : వెల్గటూర్ మండలం రాజక్కపల్లి గ్రామంలో బుధవారం సీసీ రోడ్డు పనులను స్పెషల్ ఆఫీసర్, ఎమ్మార్వో శేఖర్ ప్రారంభించారు. ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాల్లో బాగంగా పోచమ్మ గుడి వద్ద సుమారు రూ.10లక్షల ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్డు పనులు చేపడుతున్నట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు మెరుగు మురళి గౌడ్, బోడకుంటి రమేష్,గ్రామ శాఖ అధ్యక్షుడు మేడి మల్లేష్, గుండాటి సందీప్ రెడ్డి, %ూవీజ% డైరెక్టర్ జూపాక ప్రవీణ్, బీసీ సెల్ అధ్యక్షుడు బందెల ఉదయ్ గౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ మెరుగు నరేష్ గౌడ్, గుమ్ముల వెంకటేష్, బొడ్డు సంతోష్, మాజీ %ూవీజ% చైర్మన్ పత్తిపాక వెంకటేష్,సాయి, అజయ్, దొరిశెట్టి మల్లేశం, ఎర్రోళ్ల సతీష్ మగ్గిడి సతీష్, తాటి నాగరాజు, సంగ రామయ్య, పత్తిపాక శ్రీను, పత్తిపాక మహేందర్, రంగు భూమయ్య, కాంపెల్లి సాయి, సైరా యూత్ సభ్యులు పాల్గొన్నారు.



# తహసీల్దార్ కు వినతి




తొలిఅడుగు, కమలాపూర్, ఏప్రిల్ 02 : కమలాపూర్ మండల బీజేపీ పార్టీ నాయకులూ ఎమ్మార్వో కు వినతిపత్రం అందించారు తెలంగాణ రాష్ట్రము గత 10 సంవత్సరాల నుంచి రేషన్ బియ్యాన్ని ఇచ్చింది కూడా కేంద్ర ప్రభుత్వమే ఎప్పుడు తెలంగాణ లో సన్నబియ్యం పథకం రాష్ట్ర ప్రభుత్వం మరియు సీఎం రేవంత్ రెడ్డి గారు ఇస్తున్నట్టు ప్రజలను మభ్యపెడ్తున్నారని సొమ్ము ఒక్కరిది సోకు ఇంకోరిది అన్నట్టుగా ప్రవర్తిస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మీద మండిపడ్డారు . రాష్ట్రంలో రేషన్ సన్న బియ్యాన్ని రాష్ట్రా ప్రభుత్వం 50 దాంట్లో కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారు 40 ఇస్తున్నారని రాష్ట్రము లో వున్నా ప్రతి రేషన్ షాప్ మరియు డీలర్ల వద్ద ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి ఫోటో పెట్టాలని కమలాపూర్ మండల్ ఎమ్మార్వో గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది మండల అధ్యక్షులు రాకం శ్రీనివాస్ మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు ఇనుగాల రత్నాకర్ బిజెపి సీనియర్ నాయకులు మరియు యూవ మోర్చా నాయకులూ కార్యకర్తలు పాల్గొన్నారు.

తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

# బీసీ రిజర్వేషన్ల బిల్లు పెంపును కేంద్ర ప్రభుత్వం తక్షణం ఆమోదించాలి .....

- అసెంబ్లీలో బీసీ బిల్లు ఆమోదం పట్ల స్వీట్లు పంచుకొని, టపాసులు పేల్చి సంబరాలు ....
- చిత్తశుద్ధితో ముందుకు వెళుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదలు తెలిపిన
- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు

తొలిఅడుగు, సిరిసిల్ల టౌన్, ఏప్రిల్ 2 : అసెంబ్లీ లో బీసీ రిజర్వేషన్ పెంపునకు బిల్లు ఆమోదం చెందటం తో బీసీ రిజర్వేషన్ల బిల్లు ను కేంద్ర%శీ% ప్రభుత్వం కూడా తక్షణం ఆమోదించాలని బీసీ సంఘం డిమాండ్ చేసింది. అంతే కాకుండా అసెంబ్లీలో బీసీ బిల్లు ఆమోదం పట్ల స్వీట్లు పంచుకొని, టపాసులు పేల్చి సంబరాలు చేసుకున్నారు.విద్యా, ఉద్యోగ ,రాజకీయ రంగాలలో బీసీలకు 29 శాతం నుంచి 42% రిజర్వేషన్లు పెంచుతూ సోమవారం రోజున అసెంబ్లీలో ఆమోదం పొందిన బీసీ బిల్లును కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశపెట్టి ఆమోదం తెలుపాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు కోరారు. ఈ సందర్భంగా పర్శ హన్మాండ్లు మాట్లాడుతూ రాహుల్ గాంధీ భారత్ జూడో యాత్రలో భాగంగా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ వస్తే బీసీ కులగణన చేసి తీరుతామని హామీ ఇచ్చారని ఆ హామీని ఎన్నికల మేనిఫెస్టోలో కామారెడ్డి డిక్లరేషన్ పేరిట స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని ప్రకటించారనీ పర్శ హన్మాండ్లు గుర్తు చేశారు, దానికి అనుగుణంగా కాంగ్రెస్ పార్టీ అధికారం వచ్చిన అనంతరం కులగణన సర్వే పూర్తి చేసిందని ఇప్పుడు 29 శాతం నుంచి 42 శాతానికి బీసీ రిజర్వేషన్లు పెంచుతూ అసెంబ్లీలో బీసీ బిల్లును ఆమోదించడం చారిత్రాత్మకం అన్నారు, చిత్తశుద్ధితో కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రి పొన్నం ప్రభాకర్ , ప్రభుత్వ విప్ శ్రీనివాస్ లకు బీసీ సంక్షేమ సంఘం పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పర్శ హన్మాండ్లు అన్నారు, అసెంబ్లీలో బీసీ బిల్లుకు మద్దతు పలికిన బి ఆర్ ఎస్ పార్టీకి ,బిజెపి పార్టీకి ,ఎంఐఎం పార్టీకి, సిపిఐ పార్టీకి పర్శ హన్మాండ్లు కృతజ్ఞతలు తెలిపారు, తెలంగాణ రాష్ట్రంలో సిఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం బీసీ బిల్లు పెట్టి ఇక్కడ పని పూర్తి చేశారని ఇక మిగిలింది కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పైనే ఉందన్నారు, తెలంగాణ రాష్ట్రం కు చెందిన బిజెపి మంత్రులు, ఎంపీలు, నాయకులు కేంద్రంలో పీఎం నరేంద్ర మోడీని బీజేపీ పార్టీని ఒప్పించి 42 శాతం రిజర్వేషన్లను సాధించేందుకు బాధ్యత తీసుకోవాలని పర్శ హన్మాండ్లు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు, రాజ్యాంగ సవరణ చేసి రాజ్యాంగంలోని ఆర్టికల్ 31 సి ప్రకారం రాష్ట్రపతి ఆమోదం పొంది పార్లమెంట్లో 2/3 మెజార్టీతో బిల్లు ఆమోదం పొంది చట్టం గా తయారై రాజ్యాంగంలోని షెడ్యూల్ 9 లో చేర్చితే అప్పుడు బీసీలకు రాజ్యాంగ రక్షణ ఏర్పడుతుందని పర్శ హన్మాండ్లు అన్నారు, ఇంతవరకు బీసీ బిల్లు సవ్యంగాముందుకు జరిగిందని ఇక పూర్తిచేసే బాధ్యత కేంద్ర ప్రభుత్వం, బిజెపి పైనే ఉన్నదని పర్శ హన్మాండ్లు అన్నారు, ఇప్పుడుపార్లమెంట్ సమావేశాలు జరుగుతున్నాయి కాబట్టి ప్రస్తుత పార్లమెంట్ సమావేశాలలోనే ఈ బీసీ బిల్లును పార్లమెంటులో ఆమోదింప చేయాలని లేకపోతే ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద వద్ద బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపడతామని చెప్పి ఈ సందర్భంగా పర్శ హన్మాండ్లు ఆన్నారు,42 శాతం రిజర్వేషన్ సాధించేవరకు ఊరుకునేది లేదని ఎంతవరకైనా తెగిస్తామని సందర్భంగా పర్శ హన్మాండ్లు హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు తడక కమలాకర్, మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు బొప్ప దేవయ్య, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు చొక్కాల రాము ముదిరాజ్, పద్మశాలి సంఘం అధ్యక్షుడు గోలి వెంకటరమణ ,యాదవ సంఘం అధ్యక్షుడు జగ్గని మల్లేష్ యాదవ్ ,నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు సమ్మెట రవి ,విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు ఇల్లంతకుంట తిరుపతి, నాయకులు పంబాల దేవరాజు,తోట్ల రాములు, బోయిన శ్రీనివాస్ ,బచ్చు ప్రసాద్, కొండ విజయ్, సామల తిరుపతి, సత్యనారాయణ, బూరం ఆంజనేయులు, శ్రీధర్, శేఖర్, మల్లేశం ,గౌతం, రాజు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులను వెంటనే విడుదల చేయాలి



తొలిఅడుగు, బూర్గంపాడు, ఏప్రిల్ 02 : అక్రమ అరెస్టులతో పోరాటాలను ఆపలేరు సిపిఎం పార్టీ బూర్గంపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిరసన తెలియజేయడం జరిగింది. మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నల్ల బ్యాడ్జీలు పెట్టుకొని సిపిఎం పార్టీ నాయకుల్ని అరెస్టు చేసిన వారిని విద్యార్థులని అరెస్టు చేసిన వాళ్లని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు విశ్వవిద్యాలయం హెచ్ సీయూకే భూమిని అప్పజెప్పలని సర్వే నెంబరు 25 లో ఉన్న 400 ఎకరాల భూమి ఇప్పుడు రాష్ట్రం ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకి అప్పజెప్పలని భావించటం దారుణమని అన్నారు హైదరాబాదు అటిమి భూమి అందులో నోరులేని జంతువులు అనేక ఉన్నాయి నామిలి జింకలు దుప్పులు కుందేళ్లు ఇతర జంతువులు తల్లడిల్లుతున్నాయి అర్ధరాత్రి పైన జెసిబి లతో అడివిని సదనం చేస్తున్న సందర్భంగా ఎటు పోవాలా దారి డొంక లేకుండా తల్లడిల్లుతున్న మూగజీవులు కనీసం కనికరం లేని ప్రభుత్వం కఠినమైన నిర్ణయాలు వల్ల సమాజం కూడా నాశనం అయ్యే పరిస్థితి ఉంది అడవి జంతువులు కన్నీరు పెడుతూ అర్థనాథాలు అర్పిస్తున్నాయి కానీ ప్రభుత్వం ఆ భూమిని ప్రైవేటు వ్యక్తులకి అప్పజెప్పాలని చూస్తున్న ప్రభుత్వం అందుకు అక్కడ విద్యార్థులు పెద్ద ఎత్తున ఇక్కడ ఉన్న భూమి 400 ఎకరాల భూమిని వదిలి పెట్టేది లేదని పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతున్న విద్యార్థులకు అండగా సిపిఎం పార్టీ ఉంటుందని అన్నారు ఇతర జంతువులు కొండ చిలువలు నక్కలు తోడేళ్లు అనేకమైన జంతువులు ఉసురు తీసుకుంటున్న ప్రభుత్వం ప్రభుత్వాని హెచ్చరిస్తున్న విద్యార్థులు ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా సిపిఎం పార్టీ ఇచ్చిన పిలుపులో భాగంగా బూర్గంపాడు మండల కేంద్రంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది వెంటనే ప్రభుత్వం ఆ భూమిని వదిలి పెట్టాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన ఉద్యమాలు పెరుగుతాయని అన్నారు నివసించే పక్షులకు ప్రభుత్వమే అండగా ఉండాల్సింది పోయి వాటిని బలి తీసుకుంటున్న ప్రభుత్వం అటిమిలో ఒక కర్ర ఎవరైనా నరికిన ఒక జంతువుని చంపిన క్రిమినల్ కేసులు పెట్టటానికి చట్టపరమైన చర్యలు తీసుకుంటున్న ప్రభుత్వం ఇవాళ ప్రభుత్వమే దుర్మార్గమైన ఆలోచనతో అటివిని నాశనం చేస్తున్న తరుణంలో ప్రభుత్వం పైన క్రిమినల్ కేసులు కూడా పెట్టాల్సిన అవసరం ఉంది అధికారులు కానీ దీనిపైన సుప్రీంకోర్టు కూడా జోక్యం చేసుకోవాల్సిన అవసరం ఉందని భూములు మొత్తం అమ్మేస్తే ఉంటానికి మన రాష్ట్రంలో జానెడు చోటు కూడా లేకుండా పోతుందని ప్రభుత్వం వైఖరి మార్చుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు భయ్యా రాము, పాండవుల రామనాథం, పాపినేని సరోజన, అబిదా, కనకం వెంకటేష్, రాయల వెంకటేశ్వర్లు, సతీష్, తదితరులు ఉన్నారు.

# సొరకాయలో ఇంతుందా..?



తొలిఅడుగు, అన్ని కూరగాయల్లో సొరకాయ కూడా ఒకటి.. అయితే, చాలా మంది దీన్ని తినడానికి ఇష్టపడరు. కొందరు మాత్రం ఇష్టంగా తింటారు. సొరకాయతో పప్పు, సాంబారు వంటివి ఎక్కువగా చేస్తుంటారు. అలాగే, మరికొందరు సొరకాయను జ్యూస్‌గా కూడా తీసుకుంటారు. ఏదీ ఏమైనప్పటికీ సొరకాయ వల్ల కలిగే లాభాలు మాత్రం చాలా కొద్ది మందికి మాత్రమే తెలుసు..సొరకాయ జీర్ణ సమస్యలను తొలగించుకోవడంతో పాటుగా కొవ్వుని కరిగించుకోవడంలో అద్భుతంగా పనిచేస్తుంది. సొరకాయలో 90 శాతం నీరు ఉంటుంది. దీంతో ఎప్పుడూ హైడ్రేట్‌గా ఉండొచ్చు. వేసవి కాలంలో సొరకాయ రసం తాగితే డీహైడ్రేషన్ సమస్య రాదు. అలాగే, శరీరంలోని మలినాలు అన్నీ బయటకు పోతాయి. బాడీ డీటాక్సిఫికేషన్ కోసం సొరకాయ జ్యూస్ తాగడం ఉత్తమం అంటున్నారు నిపుణులు. సొరకాయ జ్యూస్‌తో మెటబాలిజం పై ప్రభావం పడుతుంది. దీంతో జీవక్రియ పెరగడం వల్ల కేలరీలని సులువుగా కరిగించుకోవచ్చు. షుగర్ లెవెల్స్ కంట్రోల్‌లో ఉంటాయి. తక్కువ ఆకలి వేస్తుంది. బరువు అదుపులో ఉంటుంది. సొరకాయలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, పోషకాలు కొవ్వు కణాలను విచ్ఛిన్నం చేయడానికి సహాయపడతాయి. దీంతో కొవ్వు కరుగుతుంది. గుండె సమస్యలు రావు. సొరకాయలో పీచు పదార్థం చాలా ఎక్కువగా ఉంటుంది. మంచి జీర్ణక్రియకు సహాయపడుతుంది. మలబద్దకం సమస్యను తగ్గిస్తుంది. ఇది శరీర ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో, రక్తాన్ని శుద్ధి చేయడంలో సహాయపడుతుంది. దీంతో తిన్న ఆహారం బాగా జీర్ణం అవుతుంది. బ్లోటింగ్, మలబద్ధకం వంటి సమస్యలు ఉండవు. రెగ్యూలర్‌గా సొరకాయ తినటం వల్ల శరీరంలో కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచుతుంది. దీని వలన చర్మం ఎంతో ఆరోగ్యంగా ఉంటుంది. చర్మంపై నల్లటి మచ్చలను తగ్గించడంలో, చర్మం ప్రకాశవంతంగా ఉంచడంలో సొరకాయ ఎంతో దోహదం చేస్తుంది. యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు సొరకాయలో అధికంగా ఉంటాయి. దీని వలన చర్మం ప్రకాశవంతంగా ఉంటుంది.

# చేసినవి రెండు సినిమాలే.. రెండూ డిజాస్టర్లు..



తొలిఅడుగు, సినిమా అందం, అభినయం ఉంటే సరిపోదు.. సినీ ఇండస్ట్రీలో హీరోయిన్‌గా నిలదొక్కుకోవాలంటే.. ఆ రెండింటితో పాటు కూసింత అదృష్టం కూడా తోడవ్వాలి. కొందరు హీరోయిన్లు చేసిన మొదటి సినిమాకే ఓవర్‌నైట్ స్టార్ స్టేటస్ సంపాదిస్తే.. మరికొందరు ఎన్ని సినిమాలు చేసినా కూడా.. స్టార్ హీరోయిన్ కాలేకపోతున్నారు. ఈ కోవలోకి వచ్చే భామలు కొందరు ఉన్నారు. ఇప్పుడు మేము చెప్పబోయే హీరోయిన్ కూడా ఆ కోవకు చెందిన బ్యూటీనే. ఈమె తెలుగులో చేసింది కేవలం రెండు సినిమాలే.. అయితే అవి రెండూ కూడా పెద్ద డిజాస్టర్లుగా నిలిచాయి. తెలుగులో రవితేజ లాంటి స్టార్ హీరో సరసన ఆడిపాడింది ఈ ముద్దుగుమ్మ. హిందీ వెబ్‌సిరీస్‌లతో మంచి గుర్తింపు తెచ్చుకున్న ఈ భామకు.. అటు బాలీవుడ్‌లోనూ సరైన అవకాశాలు దక్కలేదు. బీ-టౌన్‌లోనూ ఈమె కేవలం ఒక్క సినిమాలోనే నటించింది. ఆమె ఎవరని అనుకుంటున్నారా.? మరెవరో కాదు హీరోయిన్ గాయత్రీ భరద్వాజ్. 2022లో ఇట్టు సే బాత్ అనే హిందీ చిత్రంలో నటించింది గాయత్రీ భరద్వాజ్. అయితే అంతకముందే దిన్‌దొర, ఇష్క్ ఎక్స్‌ప్రెస్ అనే రెండు వెబ్ సిరీస్‌లో నటించి.. తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించింది గాయత్రీ భరద్వాజ్. ఇక 2023లో రవితేజ సరసన 'టైగర్ నాగేశ్వరరావు'.. అలాగే 2024లో అల్లు శిరీష్ సరసన 'బడ్డీ' అనే రెండు తెలుగు సినిమాల్లో నటించింది గాయత్రీ. అయితే ఇవి రెండూ కూడా బాక్సాఫీస్ దగ్గర ఘోరంగా విఫలమయ్యాయి. మరోవైపు అమ్మడు 'హైవే లవ్' వెబ్ సిరీస్‌తో ఓటీటీ ప్రేక్షకులకు మరింత చేరువైంది. ఆ సిరీస్‌లో ఇనాయ అనే రోల్‌లో తన అందంతో పాటు నటనతోనూ మెప్పించింది. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ చేతుల్లో ఎలాంటి సినిమా ఆఫర్స్ లేకపోగా.. సోషల్ మీడియాలో మాత్రం ఎలప్పుడూ యాక్టివ్‌గా ఉంటోంది. ఎప్పటికప్పుడు హాట్ హాట్ ఫోటోలను షేర్ చేస్తూ ఫ్యాన్స్‌ను అలరిస్తోంది ఈ భామ. లేట్ ఎందుకు ఆ ఫోటోలపై మీరూ ఓ లుక్కేయండి.



# సూపర్ స్టార్ల గాలి తీసేస్తున్నారే..

తొలిఅడుగు, సినిమా ఆమిర్ ఖాన్, షారుఖ్ ఖాన్, సల్మాన్ ఖాన్.. బాలీవుడ్‌ను రెండు దశాబ్దాలకు పైగా ఏలుతూ వచ్చిన సూపర్ స్టార్లు. అమితాబ్ బచ్చన్ హవా తగ్గాక ఇండియన్ బాక్సాఫీస్‌లో వీరిదే హవా. ఖాన్ త్రయంలో ఎవరికి వాళ్లు భారీ విజయాలందుకుని తమకు తామే సాటి అని రుజువు చేశారు. ఐతే వీరిలో షారుఖ్ ఖాన్ ఒక దశలో వరుస డిజాస్టర్లలో అల్లాడిపోయాడు. ఆయన కెరీర్‌కు 'పఠాన్' మళ్లీ ఊపిరి పోసింది. జవాన్ సైతం బ్లాక్ బస్టర్ అయింది. 'డంకీ' ఓ మోస్తరుగా ఆడింది. కానీ మిగతా ఇద్దరు ఖాన్స్ మాత్రం తీవ్ర ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. 'దంగల్' తర్వాత ఆమిర్ ఖాన్‌కు హిట్ లేదు. మూడేళ్లకో సినిమా చేసే ఆమిర్.. కష్టపడి చేసిన 'థగ్స్ ఆఫ్ హిందుస్థాన్', 'లాల్ సింగ్ చడ్డా' ఒకదాన్ని మించి ఒకటి డిజాస్టర్లయ్యాయి. 'లాల్ సింగ్ చడ్డా'కు అయితే మినిమం ఓపెనింగ్స్ లేవు. ఆయన స్టార్ డమ్ అంతా ఏమైందో అనిపించేలా ఘోరమైన ఫలితాన్నందుకుందీ చిత్రం. ఈ దెబ్బతో ఆమిర్ హీరోగా కొత్త సినిమానే మొదలుపెట్టలేదు. రెండేళ్ల పాటు అసలు సినిమాలకే దూరమైపోయాడు. ప్రస్తుతం స్వీయ దర్శకత్వంలో 'సితారే జమీన్ పర్' తీస్తున్న ఆమిర్.. హీరోగా మళ్లీ ఎప్పుడు సినిమా చేస్తాడో తెలియని పరిస్థితి. ఇక సల్మాన్ పరిస్థితి అయితే ఇంకా ఘోరం. ఆయన చివరగా ఎప్పుడు నిఖార్సయిన హిట్ కొట్టాడో కూడా ఫ్యాన్స్‌కు గుర్తు లేదు. తన సినిమాలు ఒకదాన్ని మించి ఒకటి డిజాస్టర్లు అవుతున్నాయి. ఈ కండల వీరుడి చివరి చిత్రం 'కిసీ కా భాయ్ కిసి కీ జాన్' డిజాస్టరే. లేటెస్ట్ మూవీ 'సికందర్' ఫలితం చూశాక ముందు సినిమాలే నయం అనిపిస్తోంది. సల్మాన్ కెరీర్లోనే అత్యంత పేలవమైన చిత్రాల్లో ఒకటిగా ఇది పేరు తెచ్చుకుంది.

# పెద్ద రేటు పలికిన 'పెద్ది' సంగీతం




తొలిఅడుగు, సినిమా రామ్ చరణ్, దర్శకుడు బుచ్చిబాబు కలయికలో రూపొందుతున్న పెద్ది ఫస్ట్ లుక్ ఇటీవలే విడుదలై అంచనాలకు కావాల్సిన మొదటి పునాది బలంగానే వేసింది. లుక్స్ పరంగా పుష్ప, రంగస్థలంతో పోలిక వచ్చినప్పటికి ఫ్యాన్స్ కోరుకున్న రీతిలోనే ఉండటంతో వాళ్ళు హ్యాపీగానే ఉన్నారు. ఇదిలా ఉండగా పెద్ది ఆడియో రైట్స్ టి సిరీస్ సంస్థ 25 కోట్లకు సొంతం చేసుకుందనే వార్త హాట్ టాపిక్‌గా మారనుంది. ఇక్కడ ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ బ్రాండ్ తో పాటు చరణ్ మార్కెట్ వేల్యూ ఇంత మొత్తాన్ని వచ్చేలా చేసింది. గేమ్ ఛేంజర్ ప్రభావంతో సంబంధం లేకుండా ఇంత రేట్ పలకడం విశేషమే. నిజానికి ఏఆర్ రెహమాన్ ఆయన స్థాయి ఫామ్ చూపించి సంవత్సరాలు గడిచిపోయాయి. క్రమం తప్పకుండా సినిమాలు చేస్తున్నారు కానీ ఒకప్పటి ప్రేమికుడు, బొంబాయి, భారతీయుడు మేజిక్ మిస్సవుతోందని ఫ్యాన్స్ ఫీలవుతున్నారు. కానీ బుచ్చిబాబు దగ్గరుండి మరీ బెస్ట్ సాంగ్స్ చేయించుకున్నాడనే టాక్ మెగా కాంపౌండ్ లో ఉంది. సహజంగా తానిచ్చిన ట్యూన్ ని మార్చడానికి ఒప్పుకోని రెహమాన్ పెద్ది కథ డిమాండ్, దర్శకుడి విన్నపం మేరకు మార్పులకు సైతం ఎస్ చెప్పారట. టీజర్ వీడియోకే రెండు మూడు సార్లు వర్క్ చేశారంటే పెద్ది మీద ఏ స్థాయిలో పని జరుగుతోందో అర్థం చేసుకోవచ్చు. ఏప్రిల్ 8 పెద్ది నుంచి చిన్న టీజర్ రానుంది. ఒక షాట్ కోసం వెయ్యిసార్లు చూస్తారని నిర్మాత రవిశంకర్ ఊరించడం అభిమానుల చెవుల్లో మారుమ్రోగుతోంది. సినిమా విడుదల ఎప్పుడనేది చెప్పకపోయినా హైప్ పరంగా సోషల్ మీడియాలో పెద్ద చర్చే జరుగుతోంది. ఇప్పటిదాకా మూడు పాటల రికార్డింగ్ పూర్తి చేసుకున్న పెద్దిలో ఇంకో రెండు ఉన్నాయట.

# వీరమల్లు సందేహాలు తీరినట్టే



తొలిఅడుగు, సినిమా పవన్ కళ్యాణ్ అభిమానులు ఓజి జపం ఎక్కువ చేస్తున్నా ముందుగా వచ్చేది హరిహర వీరమల్లునే. మే 9 విడుదల తేదీ ఇటీవలే ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే ఖచ్చితంగా మాట మీద ఉంటుందా లేదానే అనుమానాలు జనంలో లేకపోలేదు. ఇప్పటిదాకా వచ్చిన టీజర్లు, పాటలు బాగానే ఉన్నప్పటికీ ప్యాన్ ఇండియా మూవీకి కావాల్సిన ఎగ్జైట్ మెంట్ ని ఇంకా పూర్తి స్థాయిలో సృష్టించలేకపోయాయి. చూస్తేనేమో చేతిలో పట్టుమని నలభై రోజులు కూడా లేదు. ఇలాంటి పరిస్థితిలో నిజంగా వీరమల్లు అనుకున్న టైంకే వస్తుందా రాదానే డౌట్లు రావడం సహజం. వీటికో క్లారిటీ వస్తోంది. యూనిట్ టాక్ ప్రకారం హరిహర వీరమల్లు చివరి షెడ్యూల్ ఏప్రిల్ 7 నుంచి 14 వరకు జరగనుంది. ఇందులో పవన్ కాల్ షీట్లు అవసరమయ్యే రోజులు కేవలం నాలుగు. సో పెద్ద కష్టమేమీ కాదు. ఇప్పటికే షూట్ మొత్తం దాదాపు పూర్తయ్యింది. హీరో అవసరం లేని ఎపిసోడ్లన్నీ దర్శకుడు జ్యోతి కృష్ణ చకచకా తీసేశారు. క్రిష్ డైరెక్ట్ చేసిన భాగాన్ని దీంతో కలిపి ఒక ఫైనల్ ఎడిట్ కాపీని సిద్ధం చేసే పనిలో టీమ్ బిజీగా ఉంది. విఎఫ్ఎక్స్ మీద పలు విదేశీ కంపెనీలు వర్క్ చేస్తున్నాయి. అవి కూడా కొలిక్కి వచ్చినట్టే. సెన్సార్ ని ఏప్రిల్ చివరి వారంలోగా పూర్తి చేయాలనేది నిర్మాత ఏఎం రత్నం టార్గెట్. సో ఇక ఫాన్స్ నిశ్చింతగా హరిహర వీరమల్లు ప్రమోషన్లలో భాగం కావొచ్చు. ఇది మొదటి భాగం కావడంతో సీక్వెల్ ఎప్పుడు ప్లాన్ చేయాలనే దాని మీద కూడా త్వరలో నిర్ణయం తీసుకోబోతున్నారు. ఇన్ సైడ్ ఇన్ఫో అయితే పార్ట్ 2 కూడా కీలక భాగం పూర్తయ్యిందట. పవన్ కళ్యాణ్ డేట్లు ఎక్కువ అవసరం లేకుండా వీలైనంత వేగంగా తీసేలా ప్లాన్ చేస్తున్నారట.